ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 20.09.2025 సమయం.1.10 గంటలు

ముఖ్యాంశాలు

1. మహిళల సంక్షేమం ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యం అని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి అనసూయ సీతక్క అన్నారు.
2. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో అవినీతిపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను హెచ్చరించారు.
3. రాష్ట్ర పండుగ బతుకమ్మ సంబరాలు రేపటి నుంచి ప్రారంభమవుతాయి.
4. రాష్ట్ర వ్యాప్తంగా ఈ రోజు, రేపు అక్కడక్కడ ఓ మోస్తారు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది.

.....................................................

**సీతక్క**

మహిళలు సంక్షేమమే సంకల్పంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి అనసూయ సీతక్క అన్నారు. హైదరాబాద్ కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు వివేక్ వెంకట స్వామి, పొన్నం ప్రభాకర్ తో కలిసి గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఒక్క ఏడాదిలోనే 25 కోట్ల రూపాయిలను బ్యాంక్ లింకేజి ద్వారా మహిళా సంఘాలకు అందిస్తున్నామని, ప్రభుత్వమే 81 కోట్ల 51 లక్షల రూపాయిల వడ్డీలను సైతం చెల్లిస్తోందని సీతక్క పేర్కొన్నారు.

......డెస్క్

**CM-REVANTH**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ లో ఈ సాయంత్రం పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల అధికారులతో సమావేశం అవుతారు. అభివృద్ధి పనుల తీరు, స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చించే అవకాశం ఉంది.

.......డెస్క్

**SARAS:**

సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టి సర్ప్ జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ తో సంయుక్తంగా హైదరాబాదులో సరస్ మేళా 2025 నిర్వహిస్తోంది. మాదాపూర్ లో ఇందిరా మహిళా శక్తి బజారులో ఏర్పాటు చేసిన 150 స్టాల్స్ ను ఏర్పాటు చేశారు. ఈనెల 29వ తేదీ వరకు కొనసాగే ఈ ప్రదర్శనకు ప్రవేశం ఉచితం.

PTC Mulugu Dist

**ములుగు జిల్లా**

ములుగు జిల్లా నూగూరు వెంకటాపురం మండలం పాత్రాపురం గ్రామం నుండి టేకులబోరు గ్రామ శివారు వరకు ప్రధాన రహదారికి ఇరువైపులా ఈ ఉదయం సిపిఐ మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ పేరిట వాల్ పోస్టర్లు, కరపత్రాలు వెలిశాయి. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్ కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున విప్లవ జన సమీకరణలు జరగాలని, పార్టీని బలోపేతం చేయాలని సిపిఐ మావోయిస్టు కేంద్ర కమిటీ ఈ కరపాత్రాల్లో పేర్కొంది.

........పీటీసీ, ములుగు

**స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమం**

ప్లాస్టిక్ రహితంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు యువత కీలక పాత్ర పోషించాలని వనపర్తి జిల్లా స్థానిక సంస్థల ఇంచార్జీ అదనపు కలెక్టర్ యాదయ్య పిలుపునిచ్చారు. ఈ ఉదయం అమ్మ చెరువు ట్యాంకు బండ్ పై నిర్వహించిన స్వచ్ఛ తాహి సేవ కార్యక్రమంలో... పాల్గొని, మా ఆకాశవాణి ప్రతినిధి శాంతి సుజీత్ తో మాట్లాడారు.

**(సౌండ్ బైట్ : స్థానిక సంస్థల ఇంచార్జీ కలెక్టర్ యాదయ్య)**

........పీటీసీ, వనపర్తి

**ఉత్తమ్ కుమార్ రెడ్డి**

ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్‌సాయితో రాష్ట్ర నీటి పారుదల మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఎల్లుండి సమావేశమవుతారు. సమ్మక్కసాగర్ ప్రాజెక్టుకు కేంద్ర జలసంఘం నుంచి అనుమతులు రావడం ఆలస్యమవుతోన్న నేపథ్యంలో... ఛత్తీస్‌గఢ్ జారీ చేయవలసిన నో-ఆబ్జక్షన్-సర్టిఫికెట్(ఎన్‌వోసీ) తదితర అంశాలపై చర్చించనున్నారు.

Desk.

**TIRUMALA**

తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామివారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు ఈ నెల 23న ప్రారంభం అవుతాయి. అక్టోబర్ 2 వరకు తొమ్మిది రోజులు జరిగే ఈ ఉత్సవాల్లో శ్రీవారు ప్రతిరోజు ఒక్కో వాహనంపై తిరుమల మాఢవీధుల్లో భక్తులకు దర్శనమిస్తారు. రోజు ఉదయం 8 నుంచి 10 గంటల వరకు, సాయంత్రం 7 గంటల నుంచి 9 గంటల వరకు ఈ వాహన సేవలు ఉంటాయని తిరుమల తిరుపతి దేవస్థానం తెలియజేసింది.

.....TTD

**INDIRAMMA INDLU**

ఇందిరమ్మ ఇళ్ల కోసం లబ్దిదారులను లంచం అడిగితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ఇబ్బందులు ఎదురైతే... టోల్ ఫ్రీ నెంబర్ 1800 599 599 1 కు ఫిర్యాదు చేయాలని మంత్రి సూచించారు. ఖమ్మం, జగిత్యాల, కొత్తగూడెం, ఆదిలాబాద్ జిల్లాల్లో ఇళ్లు మంజూరుకాకపోయినప్పటికీ నలుగురి ఖాతాల్లో నిధులు జమచేసిన గ్రామ పంచాయతీ కార్యదర్శులను తక్షణమే సస్పెండ్ చేసి పూర్తిస్థాయి విచారణ జరిపించాలని మంత్రి నిన్న సాయంత్రం అధికారులను ఆదేశించారు.

.....Desk

**ఈ నామ్ -వరంగల్**

కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఈ-నామ్ పోర్టల్ ద్వారా వ్యవసాయ ఉత్పత్తులను ఆన్ లైన్ లో విక్రమిస్తున్నామని హన్మకొండ జిల్లా రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ పోర్టల్ వల్ల

దేశంలో ఎక్కడికైనా  తమ వ్యవసాయ ఉత్పత్తిని అమ్ముకుంటున్నామని, అది కూడా లాభం ఉంటేనే అమ్ముతున్నామని  హన్మకొండ జిల్లాకు చెందిన రైతు ఆంజనేయులు మా ఆకాశవాణి ప్రతినిధి ధరణికోట వీణా వాణితో చెప్పారు.

**(బైట్ రైతు అంజేయులు.........)**

**........పీటీసీ, వరంగల్.**

**దసరా సెలవులు**

రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలకు రేపటి  నుంచి దసరా సెలవులు ప్రారంభం కానున్నాయి. వచ్చే నెల 3 వరకూ ఈ సెలవులు కొనసాగుతాయి. విద్యాసంస్థలు సెలవుల్లో తరగతులు నిర్వహించొద్దని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని విద్యాశాఖ ఆదేశాలిచ్చింది. జూనియర్ కళాశాలలకు ఈనెల 28 నుంచి వచ్చేనెల 6 వరకు దసరా సెలవులు కొనసాగనున్నాయి. రేపటి నుండి దసరా సెలవుల నేపథ్యంలో ఆసిఫాబాద్ జిల్లాలోని ఎస్టి ఎస్సి, బిసి, కేజీబీవీ గురుకులాల పాఠశాలల్లో ఈ రోజు ముందస్తు బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. గిరిజన ఆదర్శ క్రీడా పాఠశాల మైదానంలో నిర్వహించిన  వేడుకల్లో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారిని రమాదేవి ముఖ్యఅతిథిగా పాల్గొని, సెలవులు సద్వినియోగం చేసుకుంటూ బతుకమ్మ వేడుకలతో పాటు చదువుపై దృష్టి సారించాలని ఆమె విద్యార్థులకు సూచించారు.

......పీటీసీ, ఆసిఫాబాద్

**బతుకమ్మ పండుగ-హనుమకొండ**

హనుమకొండలోని చారిత్రాత్మక వేయి స్తంభాల ఆలయం వద్ద రేపు జరగనున్న రాష్ట్రస్థాయి బతుకమ్మ ప్రారంభోత్సవ వేడుకలను ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ కార్యాలయంలో బతుకమ్మ ప్రారంభోత్సవ వేడుకల ఏర్పాట్లు, నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ కలెక్టర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ ప్రారంభోత్సవ వేడుకలలో రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, ధనసరి అనసూయ పాల్గొంటారని కలెక్టర్ తెలియజేశారు.          .....పీటీసీ, వరంగల్

**బతుకమ్మ**

తెలంగాణ రాష్ట్ర పండుగ బతుకమ్మ సంబరాలు రేపటి నుంచి ప్రారంభమవుతాయి. ఆశ్వయుజ మాసంలో శుద్ధ అమావాస్య నాడు ఎంగిలిపూల బతుకమ్మతో మొదలయ్యి మొత్తం 9 రోజుల పాటు ఈ సంబరాలు జరుపుకుంటారు. వివిధ రకాల పువ్వులతో ఒక్కో రోజు ఒక్కో తీరుగా కొలుస్తారు. 9వ రోజున సద్దుల బతుకమ్మ వేడుకల తర్వాత బతుకమ్మను నిమజ్జనం చేస్తారు. మరోవైపు ఈసారి 10వేల మంది ఆడపడుచులతో బతుకమ్మ నిర్వహించి ప్రపంచ రికార్డు నెలకొల్పేందుకు జీహెచ్ఎంసీ సిద్ధమైంది. ఈ నెల 28న హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో ఈ సంబరాన్ని నిర్వహించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. బతుకమ్మ, దసరా పండగల నేపథ్యంలో ఈ రోజు నుంచి ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడుపుతోంది. వచ్చే నెల రెండో తేది వరకు రాష్ట్రవ్యాప్తంగా 7వేల 754 ప్రత్యేక సర్వీసులు నడుపుతుండగా, వీటిలో 377 ప్రత్యేక సర్వీసులకు ముందస్తు రిజర్వేషన్ సదుపాయం కల్పించింది.

డెస్క్

**గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే**

గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే 163జీ నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులతో మధ్యవర్తిత్వ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఈ రోజు నిర్వహించారు. భూములు కోల్పోయిన రైతులకు పరిహారం ఇవ్వడానికి నెక్కొండ మండలంలోని తోపనపల్లి, ఆలంఖానిపేట, అప్పలరావుపేట, వర్ధన్నపేట నియోజకవర్గంలోని పర్వతగిరి మండలం ఏనుగల్ గ్రామాలలో భూములు కోల్పోయిన రైతులతో ఈ కార్యక్రమంలో రైతులతో అధికారులు చర్చిస్తున్నారు.

........పీటీసీ, వరంగల్

**సాశక్త్ పరివార్ అభియాస్- సిరిసిల్లా**

స్వస్థ్ నారి, సాశక్త్ పరివార్ అభియాన్ కింద రాజన్న సిరిసిల్ల జిల్లాలోని మహిళలందరికీ వైద్య పరీక్షలు నిర్వహించాలని, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. స్వస్థ్

నారి, సాశక్త్ పరివార్ అభియాన్ లో భాగంగా వేములవాడలో మహిళల కోసం నిర్వహిస్తోన్న వైద్య శిబిరాన్ని, కలెక్టర్ ఈ రోజు ఆకస్మికంగా తనిఖీ చేశారు.

.....పీటీసీ, సిరిసిల్లా

**ఖమ్మం-ఆవాస్ యోజన**

ఖమ్మం జిల్లాలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ సర్వే ప్రక్రియ వారం రోజులలో పూర్తి చేయాలని కలెక్టర్ అనుదీప్ అధికారులను ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న 13 వేల 663 ఇళ్ల సర్వేను నూరు శాతం పూర్తి చేయాలన్నారు. ఈ రోజు సర్వే జరుగుతున్న ప్రాంతాల్లో కలెక్టర్ పర్యటించి, జిల్లాలో 571 గ్రామాల్లో ఇప్పటి వరకు 69 శాతం సర్వే పూర్తి చేసినట్లు చెప్పారు.

........పీటీసీ, ఖమ్మం

**జీఎస్టీ-బైట్**

ఎల్లుండి నుంచి జీఎస్టీ తగ్గింపు అమలు చేయడం వల్ల మందులు కొనుగోలు చేసే వారికి దాదాపు ఏడు శాతం డబ్బులు ఆదా అవుతాయని జనగామకు చెందిన శ్రీనివాస ఫార్మసీ నిర్వాహకుడు యాంసాని లక్ష్మీనారాయణ అన్నారు. మా ఆకాశవాణి ప్రతినిధి బండారి నర్సింగ రావుతో మాట్లాడుతూ... జీఎస్టీ తగ్గింపు వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు.

**(లక్ష్మీ నారాయణ బైట్......)**

.........పీటీసీ, జనగాం

**గరీబ్ కళ్యాణ్ యోజన**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం కింద తమకు ఉచిత రేషన్ బియ్యం అందుతున్నాయని రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడకి చెందిన లబ్ధిదారు ఉడుతల జగన్ చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మా ఆకాశవాణి ప్రతినిధితో మాట్లాడుతూ...

**(బైట్...... ఉడుతల జగన్)**

**......పీటీసీ, సిరిసిల్లా**

**కవిత**

సుప్రీంకోర్టు స్టే ఉన్నప్పటికీ ఆల్మట్టి ఆనకట్ట ఎత్తు పెంచేందుకు కర్ణాటక సిద్ధమైందని, ఆల్మట్టిపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సుప్రీంకోర్టుకు వెళ్లాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. హైదరాబాద్ లో ఈ రోజు ఆమె విలేఖరులతో మాట్లాడుతూ... ప్రభుత్వం వెళ్లకుంటే జాగృతి తరఫున సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని పేర్కొన్నారు.

.........డెస్క్

**Seva Parv-8**

సేవా పర్వ్ - డిజిటల్ హెల్త్ ఎకోసిస్టమ్

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం సేవా-సుపరిపాలనే మంత్రంగా దేశంలో పరివర్తన కోసం నిరంతరం కృషి చేస్తోంది. సేవా పర్వ్ - సీరీస్ లో భాగంగా, మోదీ ప్రభుత్వం దేశ వ్యాప్తంగా డిజిటల్ హెల్త్ ఎకోసిస్టమ్‌ను బలోపేతం చేసిన వైనంపై ప్రత్యేక కథనం అందిస్తున్నాం.

(Voicepackage)

ఇటీవల కాలంలో ఆరోగ్య రంగంలో ప్రభుత్వం చేపట్టిన అనేక చర్యల వల్ల ఆరోగ్య పరిరక్షణ రంగం వేగంగా మారుతోంది. పెరుగుతున్న జనాభా, నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ కోసం పెరుగుతున్న డిమాండ్‌తో, డిజిటల్ హెల్త్ సొల్యూషన్స్ కూడా మెరుగుపడ్డాయి. 2021లో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించిన ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్, ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల మధ్య సహకారం తో బలమైన డిజిటల్ హెల్త్ ఎకోసిస్టమ్ కు మార్గం సులభతరం చేసింది. మిషన్‌ను ప్రారంభించిన ప్రధాన మంత్రి మోడీ దేశవ్యాప్తంగా ఆసుపత్రుల డిజిటల్ హెల్త్ సొల్యూషన్‌లను అనుసంధానించటం సాధ్యమని పేర్కొన్నారు.

(బైట్-ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ)

https://youtu.be/NIA0Fg6snCY

ఇప్పటి వరకు 80 కోట్లకు పైగా ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఖాతాలు ఏర్పడ్డాయి. 71 కోట్లకు పైగా ఆరోగ్య రికార్డులు వాటితో అందుబాటులో ఉన్నాయి. ఆయుష్మాన్ భారత్ డిజిటల్ హెల్త్

మిషన్‌లో భాగమైన eSanjeevani అత్యాధునిక క్లౌడ్-ఆధారిత టెలిమెడిసిన్ ప్లాట్‌ఫామ్ తో పాటూ  ఆధునిక వైద్య సదుపాయాలు అందరికీ అందించటంలో అడ్డంకులు పైదొలిగాయి.

-----msl

**WEATHER:**

రాష్ట్రం వ్యాప్తంగా ఈ రోజు రేపు ఓ మోస్తారు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలియజేసింది .హైదరాబాద్ తో సహా దాదాపు అన్ని జిల్లాల్లో ఉరుములతో కూడిన జల్లులు కురుస్తాయని ఎల్లో ఎలెర్ట్ జారీ చేసింది. కాగా, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని కూడా వాతావరణ శాఖ అధికారులు చెప్పారు. నిన్న రాత్రి హైదరాబాద్ లో కురిసిన వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. రోడ్లపైకి భారీగా వరద నీరు చేరుకుంది.

......డెస్క్